ESHAGNA
ఛానల్‌కి సంబంధించిన Pvt Ltd ( Broadcasting ), MSME , Trademark , Food License (Fssai) , ISI License , RNI , Trust (12A-80G), రిజిస్ట్రేషన్ చేయబడును
RTMP సర్వర్ KEY, E పేపర్ వెబ్సైట్, న్యూస్ వెబ్సైట్ చేయబడును.

Registered No : APTEL/25/A1201

# గాయత్రి వార్తలు

జాతీయ తెలుగు దిన పత్రిక



విలేకరులు కావలెను
గాయత్రి వార్తలు జాతీయ తెలుగు దినపత్రికలో ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలోని అన్ని నియోజకవర్గ, మండల కేంద్రాలలో పనిచేయుటకు ఆసక్తి గల విలేకరులు కావలెను. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
యం. నాగేశ్వర రావు
ఎడిటర్ గాయత్రి వార్తలు
సెల్: 73860 45673

PUBLISHED FROM : DELHI - MAHARASHTRA - ANDHRA PRADESH - TELANGANA - KARNATAKA - TAMILANADU - GOA - LOCKNOW - EDITOR : M. NAGESWARARAO

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్ గురువారం 21-05-2026 సంపుటి : 1 సంచిక :330 ఎడిటర్ : యం నాగేశ్వరరావు పేజీలు : 4 వెల రు : 2/-

## ‘ప్రత్యేక వ్యూహాత్మక’ స్థాయికి.. భారత్, ఇటలీ ద్వైపాక్షిక సంబంధాలు..

భారత్, ఇటలీలు తమ సంబంధాలను ప్రత్యేక వ్యూహాత్మక భాగస్వామ్య స్థాయికి పెంచాలని నిర్ణయించాయి. అదేవిధంగా వాణిజ్యం, పెట్టుబడులు, నూతన సాంకేతికతల రంగాల్లో సహకారాన్ని పెంపొందించుకునేందుకు సిద్ధమయ్యాయి. ఇటలీ పర్యటనలో భాగంగా ప్రధాని నరేంద్ర మోదీ ఆ దేశ ప్రధాని జార్జియా మెలోనీతో చర్చలు నిర్వహించారు. అనంతరం ఇరువురు నేతలు మీడియాతో మాట్లాడారు.



## ప్రధానిపై రాహుల్ విమర్శలు.. తిప్పికొట్టిన భాజపా..



ప్రధాని నరేంద్ర మోదీ ఐరోపా దేశాల పర్యటనలపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తీవ్ర విమర్శలు చేశారు. ఆర్థిక సంక్షోభం వల్ల దేశ ప్రజలు ఇబ్బందులు పడుతుంటే ప్రధాని మాత్రం ఇటలీలో చాక్లెట్లు పంచుతూ బిజీగా ఉన్నారని దుయ్యబట్టారు. ఇటువంటి చర్యలు నాయకత్వం అనిపించుకోవని..ఓ జిమ్మిక్కు మాత్రమేనని అన్నారు.



## జన గణనలో కులగణన వద్దంటూ ‘పిల్’: కొట్టేసిన సుప్రీంకోర్టు

జన గణనలో కుల గణన మినహాయించేలా ఆదేశాలు ఇవ్వాలన్న పిల్‌ను సుప్రీంకోర్టు కొట్టేసింది. ఏజెన్సీలు కులగణన సమాచారాన్ని దుర్వినియోగం చేసే అవకాశం ఉందని సర్వోన్నత న్యాయస్థానంలో ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలైంది.

### గంగమాంబకు ప్రత్యేక పూజలు చేసిన సీఎం చంద్రబాబు దంపతులు



## శ్రీశ్రీ రవిశంకర్ గొప్ప మానవతావాది

### ‘ఆర్ట్ ఆఫ్ లివింగ్’ వ్యవస్థాపకులు శ్రీశ్రీ రవిశంకర్ ఆధ్యాత్మిక నాయకుడే కాదు..



బెంగళూరులో నిర్వహించిన ఆ సంస్థ వార్షికోత్సవ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. “జాతి నిర్మాణానికి తోడ్పడుతున్న శ్రీశ్రీ రవిశంకర్‌కు ధన్యవాదాలు. సామరస్య సందేశం చేరవేతతో పాటు ఆధునిక భారత్‌కు ఆయన వారధి. అనేక ఖండాల్లో గురుదేవ్ దశాబ్దాలుగా సందేశాలు ఇస్తున్నారు. రీజియన్, రూరల్ అగ్రికల్చరల్ రీజియన్‌ల సమతుల్య అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తున్నట్లు వివరించారు.

ఒత్తిడి రహిత జీవితం, హింస లేని సమాజం కోసం ఆయన పాటుపడ్డారు. సమాజంలో నెలకొన్న సంఘర్షణలు, అస్థిరతను పారద్రోలేందుకు కృషి చేశారు. ప్రపంచ దేశాల నుంచి మారుమూల గ్రామాల వరకు అహింస స్థాపనకు పాటుపడ్డారు. 45 ఏళ్ల క్రితం సాధారణ విజన్‌తో ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఏర్పడింది. ఈ సంస్థ వార్షికోత్సవంలో పాల్గొనడం గొప్ప గౌరవం. ఇది వ్యక్తిగత, వ్యవస్థ వేడుక కాదు.. మానవత్వ విలువలకు వేడుక.

**ఏపీకి ‘ఆర్ట్ ఆఫ్ లివింగ్’ సేవలు కావాలి**

ప్రపంచంలో జరుగుతున్న యుద్ధాల కారణంగా దేశం ఇబ్బందుల్లో ఉంది. ఎంత కష్టకాలమైనా ఎదుర్కొనే గొప్ప నేత మోదీ ప్రధానిగా ఉన్నారు. ఏపీని టెక్నాలజీ హబ్‌గా రూపొందిస్తున్నాను. ఎన్నో కొత్త టెక్నాలజీలకు రాష్ట్రాన్ని వేదికగా చేస్తున్నాను. టెక్నాలజీలు ఎన్ని వచ్చినా ప్రశాంతత లేకుంటే ఉపయోగం ఉండదు. ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థ ఏపీకి తన సేవలు అందించాలి. అత్యుత్తమ రాష్ట్రంగా నిలిపేందుకు గురూజీ సహకారం కావాలి” అని చంద్రబాబు అన్నారు.

**ఐటీ సంస్కరణల ఘనత చంద్రబాబుదే: శ్రీశ్రీ రవిశంకర్**

ఐటీ సంస్కరణలు తీసుకొచ్చిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందని శ్రీశ్రీ రవిశంకర్ అన్నారు. హైదరాబాద్‌ను ప్రపంచ వేదికపై నిలిపారని ఆయన కొనియాడారు. “అమెరికా

## టెట్రా ప్యాక్‌లో వోడ్కా.. కేంద్రానికి సుప్రీం నోటీసులు



టెట్రా ప్యాకెట్లు, సాచెట్లలో వోడ్కా విక్రయాలపై కేంద్రానికి సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది.
ఎవరూ గుర్తించలేని విధంగా అలాంటి ప్యాకేజీల్లో మద్యం అమ్మకంపై నిషేధం విధించాలని అత్యున్నత న్యాయస్థానంలో పిటిషన్ దాఖలైంది.
కమ్యూనిటీ అగైనెస్ట్ డ్రంకెన్ డ్రైవింగ్ అనే సంస్థ ఈ పిటిషన్ వేసింది. ఆ సంస్థ తరఫున లాయర్ విపిన్ నాయర్ వాదనలు వినిపించారు. “అలాంటి అనేక మద్యం ఉత్పత్తుల ప్యాకింగ్‌పై సరైన హెచ్చరికలు ఉండటం లేదు.

## మెట్రోకు సూత్రప్రాయ అంగీకారానికి కేంద్రానికి అభ్యంతరం లేదు

- కేంద్ర ప్రభుత్వం అమృత్ 2.0 పథకంలో భాగంగా.. మూసీనదిలో కలుస్తున్న మురుగు నీటిని శుద్ధి చేసేందుకు మొత్తం 39 సీవేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్లను మంజూరు చేసినట్లు తెలిపారు.



## విద్యారంగంలో పెట్టుబడులకు FRBM మినహాయింపు ఇవ్వండి: కేంద్రాన్ని కోరిన భట్టి

- కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క భేటీ అయ్యారు.
- సాస్కీ పథకం కింద రూ.5వేల కోట్ల ప్రత్యేక సాయం, విద్యారంగంలో పెట్టుబడులకు ఎఫ్ఆర్‌బీఎం మినహాయింపు ఇవ్వాలని కేంద్రమంత్రిని భట్టి విక్రమార్క కోరారు.
- 2025-26 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రానికి ఇప్పటికే రూ.4,208 కోట్లు మంజూరైన విషయాన్ని ప్రస్తావిస్తూ..
- 2014-2023 మధ్య ప్రత్యేక ప్రయోజన సంస్థల (ఎస్‌పీవీ) ద్వారా తీసుకున్న అప్పుల భారం, వాటి చెల్లింపుల కారణంగా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై ఒత్తిడి పెరిగిందంటూ కేంద్రం దృష్టికి తీసుకెళ్లారు..



నూతనంగా ఏర్పడిన రాష్ట్రాలు వేగంగా అభివృద్ధి చెందుతున్నప్పటికీ..విద్య, వైద్యం, గ్రామీణ మౌలిక వసతులు, మానవ వనరుల అభివృద్ధి రంగాల్లో తెలంగాణ ప్రభుత్వం భారీ స్థాయిలో పెట్టుబడులు కొనసాగిస్తోందని నిర్మలా సీతారామన్ దృష్టికి భట్టి విక్రమార్క తీసుకెళ్లారు. విద్యారంగ అభివృద్ధికి మొత్తం రూ. 30,000 కోట్ల పెట్టుబడుల ప్రణాళిక రూపొందించిందని, దీనిలో రూ. 21,000 కోట్లతో 105 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల క్యాంపస్‌ల నిర్మాణం, మరో రూ. 9,000 కోట్లతో ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, డిగ్రీ కళాశాలలు, సాంకేతిక విద్యాసంస్థలు, డిజిటల్ మౌలిక వసతుల అభివృద్ధి చేపడుతున్నట్లు భట్టి విక్రమార్క వివరించారు.

## మత్స్యకారులకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాం

- ఆర్థిక ఇబ్బందులున్నా మత్స్యకారులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ కూటమి ప్రభుత్వం రెండో ఏడాది కూడా వేట నిషేధ సమయంలో ఇచ్చే ఆర్థిక భృతిని విడుదల చేసిందని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు.
- గత ప్రభుత్వం రూ.10 వేలు మాత్రమే ఇవ్వగా, కూటమి ప్రభుత్వం రెట్టింపు చేసి రూ.20వేలు ఇస్తోందన్నారు.



ఆర్థిక ఇబ్బందులున్నా మత్స్యకారులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ కూటమి ప్రభుత్వం రెండో ఏడాది కూడా వేట నిషేధ సమయంలో ఇచ్చే ఆర్థిక భృతిని విడుదల చేసిందని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. మత్స్యకారుల సంక్షేమం పట్ల ప్రభుత్వానికి ఉన్న నిబద్ధతకు ఇది నిదర్శనంగా అభివర్ణించారు. ఈ పథకం కోసం ప్రభుత్వం మొత్తం రూ. 262 కోట్లు వ్యయం చేస్తోందని... 1.30 లక్షల మంది మత్స్యకారులకు లబ్ధి జరుగుతోందని తెలిపారు.

## విచారణకు సహకరించాలనే నా కుమారుడిని అప్పగించా





## కొనసాగుతున్న ఉపరితల ఆవర్తనం

- సముద్ర మట్టానికి 3.1 నుంచి 5.8 కి.మీ ఎత్తులో ఆవర్తనం ఉందని పేర్కొన్నారు.
- ఆంధ్రప్రదేశ్‌కు వడగాల్పుల హెచ్చరికలు జారీ చేసింది.

వాయవ్య అరేబియా సముద్రం నుంచి లక్షద్వీప్, కోస్తాంధ్ర, కేరళ, కర్ణాటక, రాయలసీమ మీదుగా ఉపరితల ఆవర్తనం కొనసాగుతోందని విశాఖ వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు. దీని ప్రభావంతో కొన్ని చోట్ల ఉరుములు, మెరుపులతో కూడిన జల్లులు పడే అవకాశం ఉందన్నారు.

# ఎరువుల వాడకంపై శిక్షణ కార్యక్రమం

**- ఎల్ నినో- కంది.శనగ.మిరప. పొగాకు పంటలపై ప్రభావవం**

గాయత్రి వార్తలు

కురిచేడు మండల పరిధిలోని పొట్లపాడు గ్రామంలో కృషి విజ్ఞాన కేంద్రం, దర్శి వారి ఆధ్వర్యంలో సేంద్రియ మరియు జీవన ఎరువుల యొక్క ఉపయోగం మరియు రసాయన ఎరువులు సమతుల్య ఎరువుల వాడకంపై శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కేంద్ర మెట్ట నేలల పరిశోధన సంస్థ, ప్రధాన శాస్త్రవేత్త డా. కే. శ్రీనివాస్ మాట్లాడుతూ... మన దేశంలోని జిల్లాలలో అధిక రసాయన ఎరువులు వాడుతున్న జిల్లాలో మన ప్రకాశం జిల్లా కూడా ఉంది. దిగుబడులు బాగా రావటానికి మన రైతులు ఎక్కువగా రసాయనిక ఎరువులను కాంప్లెక్స్ రూపంలో వాడుతున్నారు. దీనివలన నేలలో చౌడు శాతం పెరుగుతుంది. కాబట్టి పశువుల ఎరువు లేకపోతే వానపాముల ఎరువుగానీ, పచ్చి ఆకు ఎరువులుగానీ, పచ్చిరొట్ట ఎరువులను పొలంలో వేసి కలియదున్నుకోవడం వలన భూమిలో సూక్ష్మజీవుల సంఖ్య పెరిగి భూమిలోపల ఉన్న పోషకాలు మొక్కకు అందుబాటులోనికి తీసుకొస్తాయని తెలియజేశారు. ఆలాగే ఎక్కువ రసాయనిక ఎరువులు వాడుకోవడం వలన భూమిలో నైట్రైట్, భాస్వరం స్థాయి పెరిగి నీరు, నేల కలుషితం అవుతుందని, అలాగే అధిక ఎరువులు వాడుకోవడం వలన సాగు ఖర్చు పెరిగి లాభాలు తగ్గిపోతున్నాయని తెలియజేశారు. రసాయనిక ఎరువుల వాడకం తగ్గించడానికి ప్రత్యామ్నాయ ఎరువులైన జీవన ఎరువులు, పచ్చిరొట్ట ఎరువులు, సేంద్రియ ఎరువులు, పశువుల ఎరువులు , వానపాముల ఎరువులను వాడుకోవాలని తెలియజేశారు.అలాగే రైతులందారు. కృషి విజ్ఞాన కేంద్రం శాత్రవేత్త డా.టి. వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ భూసార పరీక్షలు చేయించుకొని, వాటి ఆధారంగా ఎరువులు వాడుకొన్నట్లైతే సాగు ఖర్చు తగ్గుతుందని తెలియజేశారు. అలాగే, ఎల్ నినో ప్రభావం



వలన నైరుతి ఋతుపవనాలు మందగించి, తేలికపాటి జల్లులు, వర్షాల విరామం, ఒకే సారి పెద్ద వర్షాల కారణంగా రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడటానికి అవకాశం ఉంటుందని, ఈశాన్య ఋతు పవనాలు కూడా ఆశాజనకంగా ఉండవని చెప్పారు. దీనిని దృష్టిలో ఉంచుకుని రైతులు అప్రమత్తంగా ఉండాలని అలాగే వేసుకునే పంటల విషయంలో కంది, సజ్జ, జొన్న, ఆముదాలు, కొర్రలు వేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కురిచేడు మండలం వ్యవసాయ అధికారి సంపత్ కుమార్.గ్రామ పెద్దలు.వి ఏఏ మరియు రైతులు పాల్గొన్నారు.

# పేదోడికి ఒక న్యాయం.. పెద్దోడికి ఒక న్యాయమా?"

**- మట్టి ట్రాక్టర్లు టార్గెట్.!**
**- భారీ లారీలకు మాత్రం రియల్ వెల్కమ్.!**

గాయత్రి వార్తలు

గుంటూరు జిల్లా,పొన్నూరు పట్టణ, మండల పరిధిలో యథేచ్ఛగా సాగుతున్న అక్రమ మట్టి రవాణా ను అరికట్టడంలో స్థానిక రెవెన్యూ, పోలీసు యంత్రాంగం పూర్తిగా విఫలమయ్యారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.గత ఆదివారం పొన్నూరు మండలం మామిళ్లపల్లి పరిధిలో అక్రమంగా మట్టి తరలిస్తున్నారన్న సమాచారం మేరకు పొన్నూరు రూరల్ పోలీసులు దాడి చేసి ఒక మట్టి ట్రాక్టర్‌ను అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించారు.

**ట్రాక్టర్లపైనే ప్రతాపమా లారీలు**







**కనిపించవా**

గ్రామీణ ప్రాంతాల్లో అవసరాల మేరకు రైతులు మట్టి తరలించుకుంటుంటే పోలీసులు పనిగట్టుకొని దాడులు చేసి ట్రాక్టర్లు అదుపులోకి తీసుకుంటున్నారని, కానీ గత నెల రోజులుగా డజన్ల కొద్దీ భారీ లారీలు యథేచ్ఛగా మట్టిని పొన్నూరు మండల, పట్టణ ప్రాంతాల్లో తరలిస్తున్నా అధికారులు వాటిని కట్టడి చేయడం లేదని ప్రజలు బహిరంగంగా ఆరోపిస్తున్నారు.ట్రాక్టర్లు అయితే అంత చులకన.. భారీ లారీలను ఎందుకు అదుపులోకి తీసుకోవడం లేదు రైతులు అంటే పోలీసులకు చులకనా.. బడా రియల్ వ్యాపారులంటే భయమా." అని ప్రజలు నిలదీస్తున్నారు.

**ద్వంద్వ నీతిపై మండిపాటు..**

పేద రైతు అవసరానికి మట్టి తోలుకుంటే కేసు.రియల్ మాఫియా వందల లారీల్లో తవ్వేసి తరలిస్తుంటే చూసీచూడనట్టు వ్యవహరిస్తున్నారన్నది స్థానికుల ప్రధాన ఆరోపణ. నిబంధనలు ఉల్లంఘిస్తున్న అక్రమ మట్టి రవాణాదారులపై వివక్ష లేకుండా చర్యలు చేపట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.ఈ అంశంపై వివరణ కోసం సంబంధిత అధికారులను సంప్రదించగా అందుబాటులోకి రాలేదు. ట్రాక్టర్ లారీ పేద రియల్ మాఫియా సమస్య మూలం ఎవరో క్లియర్‌గా హింట్ పెరుగుతుంది...

# రాబోయే 24 గంటలు ప్రజల అప్రమత్తంగా ఉండాలి తహాసిల్దార్,నెహ్రూ బాబు

గాయత్రి వార్తలు

రాబోయే 24 గంటల్లో బాపట్ల జిల్లాలో కొన్ని ప్రాంతాల్లో తీవ్రమైన వేడి గాలులు (హీట్ వేవ్) వీచే అవకాశం చాలా ఎక్కువగా ఉన్నందున ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అమృతలూరు మండల పరిధిలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,మండల తహాసిల్దార్,కూచిపూడి నెహ్రూ బాబు బుధవారం తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమృతలూరు మండల పరిధిలోని ఆయా గ్రామాల్లోని వీఆర్వోలు మీ ప్రాంతాల్లోని ప్రజలు ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు అత్యవసర పరిస్థితులు తప్ప బయటకు రావద్దని,గ్రామాల్లోని మైక్ ప్రకటనల ద్వారా,చర్చిలు, మసీదులు,దేవాలయాలు, మందిరాల లోని మైకుల ద్వారా తెలియ చేయాలన్నారు.అలాగే గ్రామాల్లో టామ్‌టామ్ ద్వారా కూడా విస్తృత ప్రచారం చేయాలని,ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ ఇళ్లను వదిలి బయటకు రావద్దని సూసించారు.ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,అత్యవసరమైతేనే బయటికి వెళ్లాలని,బయటికి వెళ్లాల్సి వస్తే గొడుగు,టోపీ లేదా తలపాగా ఉపయోగించాలన్నారు. తగినంత నీరు,మజ్జిగ,కొబ్బరి నీరు వంటి ద్రవాలు తరచుగా తీసుకోవాలని,చిన్నారులు,వృద్ధులు మరియు దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారు ప్రత్యేక జాగ్రత్తలు



తీసుకోవాలన్నారు.ఎవరికైనా అస్వస్థత అనిపిస్తే వెంటనే సమీప ఆసుపత్రిలోని వైద్యాధికారిని సంప్రదించాలని,ప్రజల ఆరోగ్య భద్రతే మా ప్రధాన బాధ్యత కాబట్టి ప్రజలు రెవెన్యూ సిబ్బంది చేసే ప్రచారానికి సహకరించాలని తహాసిల్దార్,నెహ్రూ బాబు కోరారు.

# అమరావతి పట్టణంలో మూతపడ్డ మెడికల్ షాపులు

గాయత్రి వార్తలు

పల్నాడు జిల్లా అమరావతి ఆన్లైన్ అమ్మకాలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఆల్ ఇండియా మెడికల్ అసోసియేషన్ పిలుపుమేరకు బుధవారం అమరావతి పట్టణంలో మెడికల్ షాపులు మూతపడ్డాయి. అమరావతి పట్టణ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మెడికల్ షాపుల యజమానులు పురవీధుల్లో ర్యాలీ నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. ఆన్లైన్ మందుల అమ్మకాలను వ్యతిరేకిస్తూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కోవిడ్ సమయంలో కేంద్రం ఇచ్చిన ఆదేశాలను రద్దు చేయాలని,




ఆన్లైన్లో నకిలీ, ప్రమాదకర మందులు సరఫరా చేస్తున్నారనే ఆరోపణలు, ప్రజల ఆరోగ్యం దృష్టిలో పెట్టుకొని ఆన్లైన్ సేవలకు రద్దు చేయాలని నిర్వాహకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అమరావతి పట్టణానికి చెందిన కేపిఆర్ మెడికల్ నవీన్ న్యూ అపోలో బడే మియా వెంకటేశ్వర మెడికల్ బి మనోజ్ లక్ష్మీ మెడికల్ బి కృష్ణ బి నారాయణ మెడికల్ నారాయణ హోల్ సేల్ అండ్ రిటైల్ వ్యాపారులు తదితరులు పాల్గొన్నారు.

# మీ పిల్లల ఉజ్వల భవిష్యత్తు కోసం సోషల్ వెల్ఫేర్ హాస్టల్ లో చేర్పించండి



గాయత్రి వార్తలు

కురిచేడు.ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యం లో నిర్వహించే సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహాల్లో విద్యార్థిని విద్యార్థులు.చేరండి బంగారు భవిష్యత్తు సాకారం చేసుకోవాలని కురిచేడు మండలం లోని ప్రతి గ్రామం లో సాంఘిక సంక్షేమ వెల్ఫేర్ మరియు ఎడ్యుకేషన్ అసిస్టెంటెన్స్ వారు అవగాహన ప్రచార కార్యక్రమాలు నిర్వహించారు ఈ సంధర్బంగా తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తూ వారితో మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ.ఎస్టీ. విద్యార్థిని.విద్యార్థులకు ఉచిత విద్యతో పాటు హాస్టల్ వసతి అందచేస్తుందని ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.హాస్టల్ లో అందిస్తున్న మెను గురించి క్రమ శిక్షణ గురించి మంచి పోషక ఆహారం అందచేస్తామని సచివాలయ సోషల్ వెల్ఫేర్ సిబ్బంది తెలిపారు. కురిచేడు మండలంలోని ఆవుల మంద. కురిచేడు. కల్లూరు.బోధనంపాడు. గ్రామాలలో తిరుగుతూ. ప్రచారం నిర్వహించారు. సాంఘిక సంక్షేమ హాస్టల్ లో చదివిన విద్యార్థుకు పదో తరగతి పరీక్షల్లో లో 500 మార్కుల కన్నా ఎక్కువ మార్కులు సాధించి ఉత్తమ ఫలితాలు వచ్చాయని తల్లిదండ్రులకు తమ పిల్లలు ఎవరైనా హాస్టల్లో చేరవలసి ఉన్న ఇంటి వద్ద ఉన్న సచివాలయం వెల్ఫేర్ కు మరియు ఎడ్యుకేషన్ అసిస్టెంట్కు తెలియజేయాలని. ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని ఈ అవగాహన ప్రచార కార్యక్రమంలో తెలిపారు.

# వైభవంగా అర్జున తపస్సు కార్యక్రమం

గాయత్రి వార్తలు



చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం మండలం మిట్టపల్లి గ్రామంలో సుమారు 150 సంవత్సరాలు చరిత్ర కలిగిన వెలసిన శ్రీద్రౌపతి అమ్మవారి దేవస్థానం వద్ద జరిగే మహాభారత యజ్ఞంలో భాగంగా బుధవారం అర్జున తపస్సు కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు.అర్జున పాత్రధారి మెట్టు మెట్టు తపస్సు మాను ఎక్కుతూ తన పాటలు పద్యాలతో భక్తులను ఆలరించారు. బిడ్డలు లేని మహిళలు బిడ్డల కోసం తడి బట్టలతో వరం కోరుకోవడం జరిగింది.ఈ అర్జున తపస్సు కార్యక్రమానికి ఉభయధారులుగా సంక్రాంతిపల్లి మాజీ సర్పంచ్ జయచంద్ర వారి కుటుంబ సభ్యులు వ్యవహరించారు.అర్జున పాత్రధారి విసిరే విభూది,నిమ్మపండు,బోరుగులు,అరటిపండు కోసం భక్తులు ఎగబడ్డారు.ఈ కార్యక్రమంలో 7గ్రామాలకు చెందిన ప్రజలతో పాటు ఆలయ కమిటీ మెంబర్లు,గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గ్రామాలలో శాంతియుతం కోసమే కార్డునన్ సర్చ్

గాయత్రి వార్తలు



మండలం లోని బలుసుపాడు గ్రామంలో బుధవారం కార్డునన్ సెర్చ్ నిర్వహించారు. డీఎస్పీ హనుమంతరావు ఆధ్వర్యంలో సుమారు వందమంది పోలీసులు ఇంటింటికి తిరిగి గృహాలను పరిసర ప్రాంతాలను పరిశీలించారు. రానున్న పంచాయతీ ఎలక్షన్ కారణంగా గ్రామాల్లో శాంతియుతం నెలకొల్పేందుకు ఈ కార్డూన్ అండ్ సెర్చ్ నిర్వహించామని డిఎస్పి హనుమంతరావు అన్నారు. గ్రామాలలో మారణాయుధాలు మాదకద్రవ్యాల వాడకంపై జరిగిన నష్టాలపై డిఎస్పి స్థానిక ప్రజలకు వివరించారు. అందరూ కలిసిమెలిసి శాంతియుతంగా ఉండాలని గ్రామస్తులు సూచించారు. ప్రయాణ సమయంలో హెల్మెట్ ధరించాలని ప్రత్యేక ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పెదకూరపాడు సిఐ సురేష్, అమరావతి సిఐ అచ్చయ్య, అచ్చంపేట సిఐ శ్రీనివాసరావు, పెదకూరపాడు ఎస్సై గిరిబాబు, మరో వంద మంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ట్రాఫిక్ 1 అండ్ 2 పి ఎస్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్

- 16 కేసులు నమోదు
- ట్రాఫిక్ 1 అండ్ 2 సి ఐ లు రమేష్, రామారావు

గాయత్రి వార్తలు
జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ఉత్తర్వులు ప్రకారము, కాకినాడ పట్టణంలో రోడ్ యాక్సిడెంట్లను తగ్గించాలని ఉద్దేశంతో బుధవారం కాకినాడ ట్రాఫిక్ 1&2 పోలీస్ స్టేషన్ పరిధిలో, త్రాగి వాహనం నడుపుతున్న వాహనదారులకు డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించి 16 కేసులను నమోదు చేసినట్లు ట్రాఫిక్ 1 అండ్ 2 సి ఐ లు ఎన్ రమేష్, డి రామారావు తెలిపారు. వాహన తనిఖీలలో భాగంగా, తాగి వాహనం నడిపిన వాహనదారులకు, కాకినాడ మూడవ ప్రత్యేక జ్యూడిషల్ రెండవ తరగతి మేజిస్ట్రేట్ కోర్ట్ నందు చింతా నాగేంద్రరావు కోర్టులో మొత్తం 16 మంది పై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులకు శిక్ష విధించడం అయినది. ట్రాఫిక్ 1 పి ఎస్ పరిధిలో - 10, ట్రాఫిక్ 2 పి ఎస్ పరిధిలో - 06 మొత్తం = 16 కేసులు. వీరిలో ఒకరికి ఒక్కరోజు చొప్పున జైలు శిక్ష విధించగా, మిగిలిన 15 మందికి ఒక్కొక్కరికి రూ. 10,000/- చొప్పున, మొత్తం. రూ. 1,50,000/- జరిమానా విధించి నట్లు సి ఐ లు రమేష్, రామారావు తెలిపారు.

# గిరిజన బాలలకు ధార్మికశాఖ సాయం

- నేటి బాలబాలికలే రేపటి ఉత్తమ పౌరులు
- బిజెపి ధార్మిక శాఖ జిల్లా కోకన్వీనర్ వాడపల్లి లక్ష్మణాచార్యులు

గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంఛార్జి బి ప్రభాకర్





ఏలూరు జిల్లా కుక్కునూరు మండలంలోని కుక్కునూరు పంచాయతీలో ఉన్న కిష్టారం గిరిజన గ్రామానికి చెందిన ఊకే బుల్లెమ్మ కూలి నాలి చేసుకుంటూ తన పిల్లలతో కాలం వెళ్లదీస్తుంది. ఆమె ఆర్థిక పరిస్థితి బాగోలేక పోవడంతో పిల్లలకు సరైన దుస్తులు కూడా కొనివ్వలేని దయనీయ స్థితిలో ఉన్నారు. వారి కుటుంబ పరిస్థితిని గమనించిన బిజెపి ధార్మిక శాఖ జిల్లా కో కన్వీనర్ బుధవారం ఆ కుటుంబానికి పాతిక కేజీలు బియ్యం, మనవడికి దుస్తులను అందజేశారు. అనంతరం లక్ష్మణాచార్యులు మాట్లాడుతూ చిన్నతనంలో పిల్లలకు పేదరికాన్ని పరిచయం చేయకూడదని, ఈ సమయంలో వారు కష్టం అనేదివారికి తెలియనీయకూడదనే ఉద్దేశంతో నా చిరు సాయాన్ని అందించానని తెలిపారు. ఈ విధంగా ఉన్నత కుటుంబాల వారు ఇలాంటి నిరుపేద గిరిజనులకు సాయం అందించి ఆదర్శంగా నిలవాలని, నేటి ఈ బాల బాలికలను రేపటి ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో అందరూ సహాయ సహకారాలు అందించాలని ఆయన పిలుపునిచ్చారు.

# రహదారి భద్రతపై కఠిన చర్యలు తప్పవు: కలెక్టర్ వెట్రిసెల్వి



గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంఛార్జి బి ప్రభాకర్
జిల్లాలో ప్రతి ఒక్కరూ రహదారి భద్రత నియమాలు తప్పనిసరిగా పాటించాలని కలెక్టర్ వెట్రిసెల్వి సూచించారు. బుధవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఎస్పీ ప్రతాప్ శివకిషోర్ తో కలిసి ఆమె మాట్లాడారు. వాహనాలు నడిపేటప్పుడు మొబైల్ ఫోన్ మాట్లాడటం, మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం ప్రమాదకరమని హెచ్చరించారు. హెల్మెట్, సీట్ బెల్ట్ ధారణపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. రహదారి భద్రతా నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

# కిశోర వికాసం ప్రత్యేక వేసవి శిబిరాల కార్యక్రమం.

గాయత్రి వార్తలు
కనిగిరి మండలం లింగారెడ్డిపల్లి ఆఫ్ కొత్తపల్లి అంగన్వాడీ కేంద్రమునందు" కిశోర వికాసం ప్రత్యేక వేసవి శిబిరాల కార్యక్రమం ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎం వి ఎస్. పార్వతి ఆధ్వర్యంలో "చట్టాలపై అవగాహన వాటి ప్రాముఖ్యత" అనే అంశంపై కిశోర బాలబాలికలకు అవగాహన కార్యక్రమం నిర్వహించడ మైనది. పార్వతి మాట్లాడుతూ భారత ప్రభుత్వం బాలబాలికల రక్షణ, విద్య, సాధికారత కోసం పోక్సో చట్టం ,బాల్య వివాహ నిషేధ చట్టం, విద్యాహక్కు చట్టం ,బాల కార్మిక నిషేధ చట్టం, గృహహింస చట్టం, రాజ్యాంగ హక్కులను కల్పించిందని అన్నారు. పోక్సో చట్టం-2012 అనేది18 సంవత్సరముల లోపు పిల్లలకు లైంగిక వేధింపులు, దోపిడీ మరియు అశ్లీలత నుండి



రక్షించడానికి తీసుకొచ్చిన కఠినమైన చట్టమని ,రక్షణకు ప్రత్యేక కోర్టులు ఉన్నాయని నేరం తీవ్రతను బట్టి 10 సంవత్సరముల నుండి మరణశిక్ష వరకు పడే అవకాశం ఉందని అన్నారు. బాల్యవివాహ నిషేధ చట్టం-2006ను గురించి, దానివల్ల కలిగే ఆరోగ్య సమస్యలను గురించి , జరిగితే పడేశిక్షలను గురించి, టీనేజ్ ప్రెగ్నెన్సీ వల్ల కలిగే దుష్ప్రభావాలను గురించి, విద్యాహక్కు చట్టం-2009 గురించి, గృహహింస చట్టం గురించి, రాజ్యాంగ హక్కులను గురించి కిశోర్ బాలికలకు అవగాహన కలిగించిరి .బాలికలకు కలిగిన పలు సందేహాలను నివృత్తి చేయడం జరిగినది. బాల బాలికలకు ఏదైనా సమస్య కలిగితే అత్యవసర సహాయం కోసం చైల్డ్ హెల్ప్ లైన్ 1098 కు,పోలీసు 100కు ఫోన్ చేసి రక్షణ పొందవచ్చు నన్నారు. బాలికలందరూ విద్యను అభ్యసిస్తామని, బాల్యవివాహాలు చేసుకోబోమని ప్రతిజ్ఞ చేసిరి. తదుపరి గ్రామంలో కిశోర వికాసం అవగాహన ర్యాలీ నిర్వహించిరి. కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్త బి. ధనమ్మ గ్రామంలో కిశోర బాలికలు, మహిళలు, పిల్లలు పాల్గొన్నారు.

# "భారతీయ భాషా వేసవి శిబిరం" విజయవంతం

గాయత్రి వార్తలు
సత్తెనపల్లిలోని పి.యం. శ్రీ కేంద్రీయ విద్యాలయంలో మే 13వ తేదీ నుండి 20వ తేదీ వరకు "భారతీయ భాషా వేసవి శిబిరం" బుధవారం విజయవంతంగా ముగిసింది. ఈ ప్రత్యేక శిబిరంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తెలుగు భాష, సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహనను పొందారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రిన్సిపాల్ జగదీష్ కుమార్ గుప్తా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. తెలుగు ఉపాధ్యాయురాలు యం. మాధవి సాదరంగా స్వాగతం పలికారు. శిబిరం అంతటా విద్యార్థులు అభ్యసనం పట్ల ప్రగాఢమైన ఆసక్తిని, ఉత్సాహాన్ని ప్రదర్శించారు. ఈ వేసవి శిబిరం పిల్లలకు తెలుగు చదవడం, రాయడం లో విద్యార్థులు మెలకువలను నేర్చుకున్నారు.





విద్యార్థులు ఆంధ్రప్రదేశ్ జానపద సంగీతం, నృత్యం, చిత్రకళ, సాంప్రదాయ ఆహారం, స్థానిక పర్యాటక ప్రదేశాలు మరియు సాంస్కృతిక వారసత్వం గురించి కూడా తెలుసుకున్నారు. శిబిరంలో ప్రతిరోజూ వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థులు తెలుగు పలకరింపులు, అక్షరాలు, అంకెలు మరియు సాధారణ భాషను నేర్చుకున్నారు. కళ, సంగీతం, నృత్యం, చిత్రలేఖనం, సాంప్రదాయ ఆటలు, కథలు చెప్పడం, సాంస్కృతిక కార్యక్రమాలు, స్థానిక చరిత్ర మరియు భూగోళశాస్త్రం గురించిన ఆసక్తికరమైన విషయాలను పిల్లల అనుభవాన్ని సుసంపన్నం చేశాయి. ఈ శిబిరంలో పాల్గొనడానికి తమ పిల్లలను ప్రోత్సహించి, పాఠశాలకు మద్దతు ఇచ్చిన తల్లిదండ్రులందరికీ పాఠశాల తరుపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసారు. ఈ శిబిరం విద్యార్థులకు విజ్ఞానదాయకమైన, సృజనాత్మకమైన మరియు చిరస్మరణీయమైన అనుభవంగా నిలిచింది.

# ప్రభుత్వ పనుల్లో జాప్యం లేకుండా లక్ష్యాల సాధన చేయాలి

- అదనపు కమిషనర్ సుధాకర్

గాయత్రి వార్తలు
రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన పనులను జాప్యం లేకుండా లక్ష్యాల సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కాకినాడ నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ కేటీ సుధాకర్ టౌన్ ప్లానింగ్ అధికారులకు సూచించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు కాకినాడ నగర పాలక సంస్థ సమావేశ మందిరంలో అదనపు కమిషనర్ కేటీ సుధాకర్ ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల త్వరిత పరిష్కారం, జనగణన పనుల తుది పూర్తి, డిజిటల్ డోర్ నంబరింగ్ కార్యక్రమాల అమలు తదితర అంశాలపై సమగ్రంగా సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ కె టి సుధాకర్ మాట్లాడుతూ ప్రభుత్వానికి సంబంధించిన ప్రతి కార్యక్రమాన్ని జాప్యం లేకుండా నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని అధికారులకు స్పష్టం చేశారు. ముఖ్యంగా ప్రజలకు నేరుగా సంబంధం ఉన్న ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండా వేగవంతంగా పరిష్కరించాలని సూచించారు. జనగణన పనులను ఖచ్చితత్వంతో పూర్తి చేయడంతో పాటు డిజిటల్ డోర్ నంబరింగ్ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని తెలిపారు. అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేసి ప్రభుత్వ లక్ష్యాలను విజయవంతం చేయాలని




పిలుపునిచ్చారు. అనంతరం ఏ సి పి శ్రీనివాస్ సంబంధిత సిబ్బందికి పలు సూచనలు జారీ చేసి, పెండింగ్ పనులను వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. సమావేశంలో టౌన్ ప్లానింగ్ సిబ్బంది, లైసెన్స్ టెక్నికల్ పర్సన్స్ పాల్గొన్నారు.

# ప్రకాశం పంతులు పోరాట స్ఫూర్తిని త్యాగాలను ఆదర్శంగా తీసుకోవాలి





- రాష్ట్రాభివృద్ధిలో భాగస్వాములు కావాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి
- డాక్టర్ డోలా బాల వీరాంజనేయస్వామి

గాయత్రి వార్తలు
టంగుటూరి ప్రకాశం పంతులు వర్ధంతిని పురస్కరించుకుని బుధవారం ఒంగోలు కలెక్టరేట్ ఆవరణలో ఉన్న ఆయన విగ్రహానికి మంత్రి డా. డోలా బాల వీరాంజనేయ స్వామి. జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి. ఒంగోలు. సంతనూతలపాడు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ రావు. బి.ఎన్. విజయకుమార్, ఎపి పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ డా నూకసాని బాలాజీ, ఒంగోలు పట్టణాభివృద్ధి సంస్థ చైర్మన్ షేక్ రియాజ్. పిడిసీసీ బ్యాంక్ చైర్మన్ డా కామేపల్లి సీతారామయ్య, ఒంగోలు మార్కెటింగ్ యార్డు చైర్మన్ వెంకటరావులతో కలసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ..స్వాతంత్ర్య పోరాటం కోసం త్యాగం చేసిన వ్యక్తి టంగుటూరి ప్రకాశం పంతులు గారని. వారి త్యాగాలను స్ఫూర్తిగా తీసుకుని ఆయనకు ఘనంగా నివాళులు అర్పించాల్సిన భాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. వారు ప్రకాశం జిల్లా వినోద రాయుని పాలెం.లో జన్మించడం, జాతికి చేసిన సేవలకు గుర్తుగా వారి పేరున ప్రకాశం జిల్లా ఏర్పడం జరిగిందన్నారు. మద్రాసులో సైమన్ కమిషన్ వ్యతిరేక ప్రదర్శనలో తుపాకి కెదురుగా గుండెనుంచి ఆంధ్రకేసరి అని పేరు పొందారన్నారు. ఆంద్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు పోరాట స్ఫూర్తిని. త్యాగాలను ప్రతి ఒక్కరూ రాష్ట్రాభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి శ్రీధర్ రెడ్డి. ఒంగోలు ఆర్డిఓ చంద్రశేఖర్ నాయుడు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా వెంకటేశ్వర రావు. మెప్మా పిడి విజయలక్ష్మి, తహసీల్దార్ మధుసూదన్ రావు, టంగుటూరి ప్రకాశం పంతులు. మునిమనవడు సంతోష్ కుమార్, ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.


# కమల్ హాసన్ పొదుపు మంత్రం ఎకానమీ సీట్లో హైదరాబాద్‌కు రాక



విశ్వనాయకుడు కమల్‌హాసన్ తీసుకున్న ఓ నిర్ణయంతో ఆయన ఎంత గొప్ప నటుడో, ఆయన వ్యక్తిత్వం ఎంత గొప్పదో చెబుతూ వైజయంతీ మూవీస్ సంస్థ ఓ ట్వీట్ చేసింది. ఇటీవల కాలంలో సినిమా షూటింగ్ బడ్జెట్ కన్నా నటీనటులకు కల్పించే సౌకర్యాలు ఖర్చే ఎక్కువ అవుతోంది. మేకర్స్ అనవసరపు ఆర్భాటాల తగ్గించుకోవాలంటూ కమల్ హాసన్ ఇటీవల ఓ ప్రకటన జారీ చేశారు. అంతేకాదు దానిని ఆచరణ రూపంలోనూ చూపించారు. ఈ నేపథ్యంలో ఆయన 'కల్కి' సీక్వెల్ షూటింగ్‌కు ఎకానమీ ఫ్లైట్‌లో హైదరాబాద్‌కు వచ్చారు. దీనిని ఉదహరిస్తూ వైజయంతి మూవీస్ సంస్థ ఆయనను అభినందించింది. 'ప్రస్తుతం సినిమా పరిశ్రమ నిర్మాణపరంగా ఎంతో కష్టాలను ఎదుర్కొంటోంది. ఇలాంటి సమయంలో కమల్‌హాసన్ ప్రైవేట్ చార్టర్ విమానాలు, విలాసవంతమైన ప్రయాణాలను పక్కనపెట్టి, ఎకానమీ ఫ్లైట్‌లో నేరుగా షూటింగ్ సెట్‌కు వస్తున్నారు. ఆ నిర్ణయం ఆయన ఎంతటి దిగ్గజమో తెలియజేస్తోంది. చిత్ర పరిశ్రమలో అద్భుతాలు జరగడానికి ఇది మొదటి అడుగు అనుకోవచ్చు' అని ట్వీట్‌లో వైజయంతి మూవీస్ సంస్థ పేర్కొంది. ప్రభాస్ హీరోగా నాగ అశ్విన్ దర్శకత్వం వహించిన 'కల్కి 2898 ఏడీ' చిత్రానికి కొనసాగింపుగా కల్కి పార్ట్ 2 రూపొందుతున్న సంగతి తెలిసిందే! ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ హైదరాబాద్‌లో జరుగుతోంది. ఇందులో కమల్ సుప్రీం యాస్కిన్‌గా నటిస్తున్నారు. ఈ మధ్యన కమల్, అమితాబ్‌పై కీలక సన్నివేశాలను తెరకెక్కించారు. తాజా షెడ్యూల్ కోసం కమల్ హైదరాబాద్ వచ్చారు. దీనికి సంబంధించిన ఓ ఫొటోను వైజయంతీ సంస్థ ట్వీట్ చేసింది.

# 23న భోపాల్‌లో పెద్ది సందడి

రామ్ చరణ్ హీరోగా బుచ్చిబాబు దర్శకత్వంలో రానున్న చిత్రం 'పెద్ది'. జూన్ 4న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ నేపథ్యంలో ప్రముఖ నగరాల్లో దీని స్పెషల్ ఈవెంట్‌ను నిర్వహించాలని టీమ్ భావిస్తోంది. తాజాగా ముంబయిలో ట్రైలర్ లాంచ్ ఈవెంట్ జరిగిన విషయం తెలిసిందే. దీని తర్వాత మే 23న మధ్యప్రదేశ్‌లోని భోపాల్‌లో ఏఆర్ రెహమాన్‌తో లైవ్ కాన్సర్ట్‌ను నిర్వహించనున్నారు. భారీ స్థాయిలో జరగనున్న ఈ ఈవెంట్ కోసం టీమ్ పనులు ప్రారంభించింది. తాజాగా భోపాల్‌లోని బీహెచ్ఈఎల్ గ్రౌండ్స్‌లో పూజా కార్యక్రమాన్ని నిర్వహించింది. ఇప్పటికే 'పెద్ది'నుంచి వచ్చిన రెండు పాటలు సూపర్ హిట్‌గా నిలిచి కోట్లలో వ్యూస్‌ను సొంతం చేసుకున్నాయి. ఇప్పుడు స్పెషల్ సాంగ్ రానుండడంతో అందరిలో ఆసక్తి నెలకొంది. 'పెద్ది'లో స్పెషల్ సాంగ్ హైలైట్‌గా నిలుస్తుందని ఇటీవల ఓ ఇంటర్వ్యూలో బుచ్చిబాబు తెలిపారు. ఆ పాట ఏఆర్ రెహమాన్ మ్యూజిక్ బ్లాస్ట్ అని పేర్కొన్నారు. ఇక తాజాగా విడుదలైన 'పెద్ది' ట్రైలర్ అన్ని భాషల్లో కలిపి 63 మిలియన్ల వ్యూస్ వచ్చినట్లు టీమ్ తెలిపింది. అన్ని సోషల్ మీడియా వేదికల్లోనూ అది ట్రెండింగ్‌లో ఉందని పేర్కొంది. రామ్‌చరణ్‌కు జోడీగా జాన్వీకపూర్ నటిస్తోన్న ఈ సినిమాలో శివరాజ్ కుమార్, జగపతి బాబు కీలకపాత్రల్లో కనిపించనున్నారు.



# మీ ఊహకు కూడా అందని కాక్‌టెయిల్ 2

వైవిధ్యమైన పాత్రలో ప్రేక్షకుల్ని అలరిస్తూ మెప్పిస్తుంటుంది కథానాయిక రష్మిక. ప్రస్తుతం ఆమె 'కాక్‌టెయిల్ 2' సినిమాతో బిజీగా ఉన్న సంగతి తెలిసిందే. ఆమె, హిందీ హీరో షాహిద్ కపూర్, కృతి సనన్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న చిత్రమిది. హోమి అడజానియా దర్శకత్వం వహిస్తున్నారు. తాజాగా ఈ సినిమా ట్రైలర్‌ను ఈ నెల 29న విడుదల చేయనున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే ఇటీవలే ఈ చిత్రానికి సంబంధించిన మ్యూజికల్ ఈవెంట్‌ను నిర్వహించింది చిత్రబృందం. రష్మిక మాట్లాడుతూ.. "కాక్‌టెయిల్ 2' చాలా భిన్నమైన చిత్రం. మీ ఊహకు కూడా అందదు. ముఖ్యంగా ఈ సినిమాలో కృతి అద్భుతంగా నటించింది. మాకు, షాహిద్‌కు మధ్య కెమిస్ట్రీ మరో స్థాయిలో ఉంటుంది. ఈ భిన్నమైన ప్రేమకథను అందరూ ఎంజాయ్ చేస్తారు. ఇప్పటి వరకూ మీరు చూసింది చాలా తక్కువ. ముందు ముందు మంచి సర్‌ప్రైజ్‌లు ఉన్నాయి. వాటిని చూడడం కోసం నేను కూడా ఉత్సాహంగా ఎదురుచూస్తున్నా" అని చెప్పుకొచ్చింది. మడాక్ ఫిల్మ్స్ నిర్మిస్తున్న ఈ చిత్రం జూన్ 19న థియేటర్లలోకి రాబోతుంది.






# కురుప్ప వసూళ్ల సునామీ

కోలీవుడ్ స్టార్ హీరో సూర్య, త్రిష జంటగా ఆర్జే బాలాజీ దర్శకత్వంలో తెరకెక్కిన మైథలాజికల్ యాక్షన్ డ్రామా 'కరుప్పు' బాక్సాఫీస్ వద్ద రికార్డుల వేట కొనసాగిస్తోంది. ఈ చిత్రం కేవలం 4 రోజుల్లోనే ప్రపంచవ్యాప్తంగా రూ.150 కోట్లకు పైగా గ్రాస్ వసూలు చేసి సంచలనం సృష్టించింది. వారాంతంలోనే కాకుండా వర్కింగ్ డే అయిన సోమవారం కూడా ఈ సినిమా థియేటర్లలో భారీ వసూళ్లను సాధించింది. అడ్వాన్స్ బుకింగ్స్ కూడా ట్రెండీగా, చాలా స్టాం÷-రగ్‌గా ఉన్నాయి. ఈ జోరు చూస్తుంటే సూర్య సినీ కెరీర్‌లోనే అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రంగా 'కరుప్పు' నిలవడం ఖాయంగా కనిపిస్తోంది. పాత రికార్డులను తిరగరాస్తూ దూసుకుపోతున్న ఈ చిత్రం త్వరలోనే రూ.200 కోట్ల క్లబ్‌లో చేరే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

# బాలల చిత్రంగా సమ్మర్ హాలిడేస్




ధీరజ్ మొగిలినేని ఎంటర్ టైన్ మెంట్స్ బ్యానర్ పై 'సమ్మర్ హాలిడేస్' అనే బాలల చిత్రం రాబోతోంది. చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసే అందమైన కథతో దర్శకుడు శ్రీకర్ ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు.మాస్టర్ రోహన్, మాస్టర్ అరుణ్, 'మన శంకర వరప్రసాద్ గారు' మూవీ ఫేమ్ బేబి ఖుషి కీలక పాత్రలు పోషిస్తున్నారు. మంగళవారం ఖుషి పుట్టినరోజు సందర్భంగా ఈ చిత్రం నుంచి బర్త్ డే పోస్టర్ రిలీజ్ చేశారు. ఖుషి 'మన శంకర వరప్రసాద్ గారు' సినిమాలో మెగాస్టార్ చిరంజీవి కూతురి పాత్రలో నటించి అందరిని ఆకట్టుకుంది. ఇందులో ఆ చిన్నారి కీలక పాత్రతో మెప్పించనుందని మేకర్స్ చెబుతున్నారు. ఈ సినిమా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది.

# నా భార్య వచ్చే ఎన్నికల్లో పోటీ చేస్తుంది: మంచు మనోజ్




తన భార్య మౌనిక వచ్చే ఎన్నికల్లో పోటీ చేస్తారని నటుడు మంచు మనోజ్ స్పష్టం చేశారు. తెలుగు రాష్ట్రాల్లో తన సేవా కార్యక్రమాలను విస్తృతం చేసేందుకు ఆయన ఇటీవల ఐక్య సంస్థను ప్రారంభించిన విషయం తెలిసిందే. దీనిపై ఉన్న పలు సందేహాలపై ఆయన స్పష్టతనిచ్చారు.మే 20న తన పుట్టినరోజు సందర్భంగా నేడు మీడియాతో మనోజ్ సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఐక్య గురించి మాట్లాడారు. ఇది రాజకీయ సంస్థ కాదన్నారు. రాజకీయాలకు ఈ సంస్థకూ ఎలాంటి సంబంధం లేదన్నారు. ప్రజల గొంతుకగా ఉండేందుకు దీన్ని ప్రారంభించినట్లు చెప్పారు. దీని కార్యకలాపాల కోసం సొంత నిధులనే వెచ్చించనున్నట్లు తెలిపారు. అలాగే, తన సతీమణి మౌనిక వచ్చే ఎన్నికల్లో పోటీ చేస్తారని వెల్లడించారు. ప్రస్తుతం రాజకీయాల్లో భాగమయ్యామని స్పష్టం చేశారు.మీ నాన్నతో ఉన్న గొడవలు సద్దుమణిగాయా? అని అడగ్గా.. 'అది ఎవరిని అడగాలో మీకు తెలుసు. కానీ, మైక్‌తో వెళ్లకండి. వెళ్లినా హెల్మెట్ పెట్టుకోండి' అని సరదాగా చెప్పారు.

# డ్యాన్స్ నచ్చింది.. బంగారు గాజులు ఇచ్చింది..

తెలుగు, హిందీ సహా పలు భాషల్లో నటించి మెప్పించారు టబు . నటిగా మాత్రమే కాదు, దాతృత్వంలోనూ మంచి మనసును చాటుకున్నారట. డ్యాన్స్ ఆర్టిస్ట్ రుబీనా ఖాన్ తాజాగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో టబు గురించి ఆసక్తికర విషయాన్ని పంచుకున్నారు. గోవింద నిహలానీ దర్శకత్వంలో అజయ్ దేవ్‌గణ్, టబు జంటగా నటించిన యాక్షన్ డ్రామా 'తక్షక్'. 1999లో విడుదలైన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద మంచి విజయాన్ని అందుకుంది. ఇందులో 'రంగ్‌దే' గీతంలో టబు తన డ్యాన్స్‌తో అలరించిన సంగతి తెలిసిందే. ఈ పాట షూటింగ్ పూర్తయిన తర్వాత డ్యాన్స్ మాస్టర్ సరోజ్‌ఖాన్‌తో పాటు, మిగిలిన డ్యాన్స్ అసిస్టెంట్‌లందరికీ టబు బంగారు గాజులు, చైన్‌లు ఇచ్చారట. అలాగే మిగిలిన డ్యాన్సర్లకు కూడా డబ్బులు ఇచ్చినట్లు తెలిపారు.

"రంగ్ దే' సాంగ్‌లో తన డ్యాన్స్ స్టెప్స్ పర్‌ఫెక్ట్‌గా రావడానికి టబు చాలా కష్టపడ్డారు. రిహార్సల్స్ సమయంలో కూడా విరామం తీసుకోలేదు. ఎందుకంటే మాస్టర్ చెప్పిన స్టెప్స్ వేయాలంటే శరీరం సులభంగా ఎటు కావాలంటే అటు కదలాలి. ఈ విషయంలో టబు కాస్త ఎక్కువే శ్రమించాల్సి వచ్చింది. ఈ సాంగ్ షూట్ పూర్తవడానికి నాలుగైదు రోజులు పట్టింది. షూట్ పూర్తయిన తర్వాత సరోజ్‌ఖాన్ కంపోజింగ్ టబుకు బాగా నచ్చింది. దీంతో ఆమెకు బంగారు గాజులు, అసిస్టెంట్‌లకు బంగారు చైన్, బ్రేస్‌లెట్స్ కానుకగా ఇచ్చారు. అలాంటి ఆర్టిస్ట్‌ను నేను మొదటిసారి చూశాను. టబుతో కలిసి డ్యాన్స్ చేసిన మిగిలిన వాళ్లకు ఒక్కొక్కరికీ రూ.1000 చొప్పున అందించారు" అని రుబీనా చెప్పుకొచ్చారు. అలాగే షూటింగ్ సందర్భంగా మరో సంఘటనను కూడా రుబీనా గుర్తు చేసుకున్నారు. రిహార్సల్స్ సందర్భంగా ఒక డ్యాన్సర్‌కు కాలు బెణకడంతో టబు స్వయంగా వచ్చి, ప్రథమ చికిత్స అందించారని రుబీనా అన్నారు. ఆ డ్యాన్సర్ వద్దని వారించినా, 'నన్నూ మీలో ఒకరిగా చూడరా' అంటూ అన్నారని తెలిపారు.



***GAYATHRI VARTHALU Publisher, Editor and Owned by Maddineni Nageswara Rao,*** SVN Colony, Guntur, Andhra Pradesh - 522006. PRGI Reg No - APTEL/25/A1201 .. Cell No - 7386045673 ..... Printed At SUNDAY PRINTING PRESS, SVN Colony, Guntur, Andhra Pradesh - 522006 ..Cell No - 7386045673.